# జూనియర్ మజ్దూర్ నియామకాల నిలిపివేత

## హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ

సాక్షి, హైదరాబాద్: నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్(ఎన్టీపీసీ)లో జూనియర్ మజ్దూర్‌ల నియామకపు ప్రక్రియను హైకోర్టు నిలిపేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. జూనియర్ మజ్దూర్ పోస్టుల భర్తీకి 2015 డిసెంబర్‌లో నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. పోస్టులకు రాత పరీక్ష లేకుండా ఇంటర్వ్యూల ద్వారా మాత్రమే అర్హులను ఎంపిక చేస్తున్నారని తెలంగాణలోని కరీంనగర్ జిల్లాకు చెందిన సీహెచ్ అరవిందరావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ రామలింగేశ్వరరావు విచారణ చేపట్టారు. జూనియర్ మజ్దూర్‌ల నియామకపు ప్రక్రియను నిలిపేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు.